# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

టెలిఫోన్ నెంబర్: 011-230705700; ఫాక్స్ : 011-23005787

## క్రొత్త ఢిల్లీలో మే 11, 2013 నాడు బీజేపి జాతీయ అధ్యక్షులు శ్రీ రాజ్నాథ్ సింగు గారు విడుదల చేసిన పత్రికా ప్రకటన

### తీవ్రమైన అవినీతి, దానిని కప్పిపెట్టే ప్రయత్నాలు

యు.పి.ఎ. ప్రభుత్వం పెద్ద కుంబకోణాలతో భ్రష్టు పట్టింది. మొత్తం రూ. 5.5 లక్షల కోట్ల కుంబకోణాలతో స్వతంత్ర్య భారత చరిత్రలో ఇది అతిపెద్ద అవినీతికర ప్రభుత్వంగా తేలింది. పాలనలో ఉన్న ప్రభుత్వంలో నిరంతరమైన అవినీతి, లంచగొండితనం మన దేశ పాలనావ్యవస్థకే ముప్పు. దురదృష్టవశాత్తూ, చివరి వరకూ వీటిలో నిందితులైన వారిని రక్షించడమే తమ ధ్యేయంగా యు.పి.ఎ. వ్యవహరిస్తున్నది, అనివార్యమైన పరిస్థితుల్లోకూడా వారిపై అతి తక్కువ చర్యలు మాత్రంమే తీసుకొంటుంది.

**నిన్న రాత్రి లంచగొండితనం, అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న ఇద్దరు కేంద్ర మంత్రులు వారి పదవులకు రాజీనామా చేసారు. ఆలస్యం చేయకుండా ప్రధాన మంత్రి కనుక ఈ కళంకిత మంత్రులను పదవి నుండి తొలగించి ఉంటే, పార్లమెంటు బడ్జెట్ సమావేశాలను ప్రభుత్వం కాపాడగలిగి ఉండేది. ఆహార భద్రత బిల్లు, భూ సేకరణ బిల్లు లాంటి ఎన్నో ముఖ్యమైన బిల్లులు పార్లమెంటులో చర్చించి, ఆమోదించాల్సి ఉండగా, యు.పి.ఎ. ప్రభుత్వం ఆ అవకాశాన్ని జారవిడిచింది.**

ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ రైల్వే మంత్రిని కాపాడేందుకు చేసిన విఫలయత్నాలను గురించి ప్రజలు ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతున్నారు. రైల్వే మంత్రి ఎలాగూ పదవీ విరమణ చేయాలని తెలుస్తూఉంటే అతనిని కాపాడాల్సిన అవసరం ఏమిఉన్నది? **కాంగ్రెస్ పార్టీ రైల్వే మంత్రిత్వ శాఖను సరాసరి 17 ఏండ్ల తరువాత కైవశం చేసుకొన్నది, ఆ తరువాత విన్న మొదటి విషయం ప్రాయాణ చార్జీలను విరివిగా పెంచడం, మంత్రిత్వ శాఖలో ముఖ్య నియామకాలలో పెద్ద ఎత్తున లంచగొండితనానికి పాల్పడడం.**

## <u>మొత్తం వ్యవస్థకే ముప్పు</u>

సెంట్రల్ బ్యూరో అఫ్ ఇన్వెస్టిగేషన్ (సి.బి.ఐ.) ను ప్రభుత్వం యొక్క పంజరంలో చిలుక గా అభివర్ణిస్తూ సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలపైపు దృష్టి సారించమని బీజేపి ప్రజలను కోరుతున్నది. సి.బి.ఐ. బొగ్గుకుంబకోణంపై తయారు చేసిన స్తితిగాతుల నివేదికను సరాసరి కోర్టుకే సమర్పించాల్సి ఉంటే, దానిని ముందుగానే న్యాయ శాఖా మంత్రి, ప్రధాన మంత్రి కార్యాలయం, ఇతర సిబ్బందితో పంచుకోనేట్టు బలవంతపెట్టారు. శ్రీ అశ్విని కుమార్ గారు, ప్రధాన మంత్రి కార్యాలయంలోని అధికారులూ కలిసి సి.బి.ఐ. ని బెదిరించి వారికి ఆ నివేదికను సమర్పించెట్టు చేసారు. ఇది యు.పి.ఎ. ప్రభుత్వం న్యాయ వ్యవస్థను తప్పుదారి పట్టించేందుకు చేసిన తీవ్రయత్నం. ఈ ప్రవర్తన, పూర్తి ప్రభుత్వం యంత్రాంగం యొక్క నిజాయితీపై, దాని బాధ్యతారాహిత్యం పై ఎన్నో ప్రశ్నలను రేకెత్తిస్తున్నది. **ప్రభుత్వం న్యాయవ్యవస్థ యొక్క ప్రక్రియను, పరపతిని కాపాడేందుకు కంకణం కట్టుకోవాలనే సూత్రం మన ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి ముఖ్యమయిన అంశం అని మనము మరవ రాదు.**

సుప్రీం కోర్టు వ్యాఖ్యల తరువాత న్యాయశాఖా మంత్రి నేరస్తుడుగా పరిగనింపబడడమే కాకుండా, ప్రధాన మంత్రి యొక్క పరిస్తితి కూడా బలహీనపడింది. న్యాయ శాఖా మంత్రి, ఇతర అధికారులు కలిసి ప్రధాన మంత్రి గారు బొగ్గు శాఖా మంత్రిగాకూడా వ్యవహరిస్తున్న సమయానికి సంబంధించిన ఆ నివేదిక యొక్క హృదయాన్నే మార్చేశారు. శ్రీ అశ్విని కుమార్ గారు సి.బి.ఐ. నివేదికను తారుమారు చేసే ప్రయత్నం చేసారు అంటే, దాని బాధ్యత ప్రధాన మంత్రిపై ఎందుకు ఉండదు?

అది 2జి కుంబకోణం గానీ, బొగ్గు కుంబకోణం గానీ ప్రధాన మంత్రి కార్యాలయం యొక్క పాత్రపై చాలా కాలంగా అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఆ నివేదిక దృక్పదాన్నే మార్చి, ప్రధాన మంత్రిని కాపాడేందుకు ప్రభుత్వం విఫల యత్నం చేసింది. కానీ శ్రీ అశ్విని కుమార్ గారి రాజీనామా తరువాత పూర్తి ప్రభుత్వం బట్టబయలయ్యింది.

**ప్రధాన మంత్రి నుండి దృష్టిని మరలచడానికి శ్రీ అశ్విని కుమార్, శ్రీ పవన్ బన్సాల్ గార్లను బలిపశువులను చేసారని బీజేపి విశ్వసిస్తున్నది.**

**బొగ్గు కుంబకోణంపై సి.బి.ఐ. యొక్క నివేదికను న్యాయశాఖా మంత్రి, ప్రధాని కార్యాలయ సిబ్బంది ముందు ఎందుకు తారుమారు చేయాల్సి వచ్చింది?**

**అది ప్రధాన మంత్రి తాను బొగ్గు శాఖా మంత్రిగా వ్యవహరించిన సమయంలో జరిగిన వివిధ అంశాలను కప్పి పుచ్చడానికి కాదా?**

**2జి స్పెక్ట్రం కేటాయింపుల కుంబకోణాన్ని పర్యవేక్షిస్తున్న జాయింటు పార్లమెంటరీ కమిటీ (జే.పి.సి.) శ్రీ ఎ. రాజాను దాని ముందు హాజరు కావడానికి ఎందుకు అనుమతించలేదు?**

**పి.ఎ.సి. ముందు హాజరు కావడానికి సుముఖత చూపిన ప్రధాన మంత్రి, జే.పి.సీ. ముందు హాజరు కావడానికి ఎందుకు సుముఖత చూపలేదు?**

**ఈ ప్రశ్నలకు సరైన సంతృప్తికర సమాధానాలు దొరకడం లేదు.**

కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, లంచగొండితనం ఆరోపణలను ఎదుర్కోవడం ఇది మొదటిసారి కాదు. గతంలో స్వర్గీయ రాజీవ్ గాంధి, స్వర్గీయ పి.వి. నరసింహ రావుల నాయకత్వంలోని ప్రభుత్వాలు కూడా లంచగొండితనం ఆరోపణలను ఎదుర్కొన్నాయి, కానీ ఇప్పటి పరిస్తితి పూర్తిగా వాటికి విబిన్నం, ఎందుకంటే ఇప్పుడు పూర్తి పరిపాలనా వ్యవస్థను ప్రశ్నిస్తున్నారు. ప్రజలు పూర్తి ప్రభుత్వ యంత్రాంగంపై తమ విశ్వాసాన్ని కోల్పోయారు. ఒక బాధ్యతగల ప్రతిపక్ష పార్టీగా, భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలుపంచుకొనే ప్రతిఒక్కరూ వారివారి రాజకీయ పరుదులను అధిగమించి రాజకీయ వ్యవస్థపై విశ్వాసాన్ని పునరుద్ధరించాలని బీజేపి ఆశిస్తున్నది. **పూర్తి రాజకీయ యంత్రాంగంపై ప్రజల విశ్వసనీయతను పునరుద్ధరించడానికి తాను ఏమి చేయాలో ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అంతర్మదనం చేసుకొని, ఏ మార్గాన్ని ఎంచుకొంటే బాగుంటుందో నిర్ణయించాలని నేను సలహా ఇస్తున్నాను.**

**ప్రభుత్వం యెక్క నైతికబలం పూర్తిగా అడుగంటింది, కానీ అది దాని లెక్కల బలంతో కొనసాగుతున్నది.**

**యు.పి.ఏ. యెక్క లెక్కల బలం ఉత్తర ప్రదేశ్ లోని రెండు పార్టీలు, ఎస్.పి., బి.ఎస్.పి ల నుండి వస్తున్నది.**

నేను **ఎస్.పి., బి.ఎస్.పి లను కోరేది ఏమిటంటే, వారికి నిజంగా వ్యవస్థ దిగజారిందని అనిపిస్తే, ప్రజలు బాధలు పెరిగాయని అనిపిస్తే వారు వెంటనే యు.పి.ఎ. కి తమ మద్దతును ఉపసంహరించుకోవాలి. లేకుంటే వారు కూడా ఈ అధమ పరిస్తితులకు బాధ్యత వహించాల్సి ఉంటుంది.**

యు.పి.ఏ. యెక్క పరపతి ఎంత దిగాజారిందంటే, ఆలస్యంగా నయినా శ్రీ అశ్విని కుమార్, శ్రీ పవన్ బన్సల్ గార్లు పైతోలగడం అనేది దాని పరపతిని పునరుద్ధరించ జాలదు.

ప్రభుత్వం, దాని పూర్తి యంత్రాంగం పార్లమెంటులో రేకెత్తించిన విషయాలపై స్పందించకుండా ఉండాలని నిర్ణయించినందున, **బీజేపి ప్రజల వద్దకు వెళ్లాలని నిర్ణయించింది. మే 27 నుండి జూన్ 02, 2013 వరకు బీజేపి దేశ వ్యాప్తంగా నిరసనను, అవగాహన పెంపొందించే కార్యక్రమాలను ధర్నాల ద్వారా, జైలు భరో**

**ఆందోళన ద్వారా యు.పి.ఏ. ప్రభుత్వం యొక్క దుష్పరిపాలనకు, నిర్ణయ లోపం, పెరుగుతున్న అవినీతికి వ్యతిరేకంగా కార్యక్రమాన్ని చేపట్ట నున్నది.**

<u>దేశ శాంతి భద్రతలకు ముప్పు</u>

యు.పి.ఏ. ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశ శాంతి భద్రతల పరిస్థితి ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటున్నది. మన దేశ సరిహద్దులు ఇతర దేశాల చొరబాటుకు వదిలేసారు. ఇటీవల లడాఖ్ లోని దౌలత్ బేగ్ ఒల్డి ప్రాంతంలో జరిగిన సంఘటన దానికి చాలా స్పష్టమైన, భయానకమయిన ఉదాహరణ. చైనా సైనికులు మన ప్రాంతంలోకి చొచ్చుకొన్నారు, భయం లేకుండా గుడారాలుకూడా నాటారు. ముఖ్యంగా రాజకీయ పటిష్టత లేనందున మూడు వారాల పాటు ఆ వివాదం కొనసాగింది. ఇప్పుడు చొరబాటు వివాదం తొలగిపోయిందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఒప్పందంలో భాగంగా అక్కడ ఉన్న బంకర్లు లాంటి మన మిలిటరీ సదుపాయాలను తొలగించడానికి, చినార్ వాలీలో మన గస్తీని తగ్గించడానికి మన ప్రభుత్వం ఒప్పుకొన్నదని పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. మన దేశ భద్రత, సార్వభౌమత్వాన్ని కాపాడే విషయంలో మా పూర్తి నైతిక మద్దతును ప్రభుత్వానికి ఇస్తామని చెబుతూ, అక్కడ ఏమి జరుగుతున్నదో వివరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ సాల్మాన్ ఖుర్షీద్ చైనాలో తన అధికారిక పర్యటనలో భాగంగా ఈ వారం బీజింగ్ చేరారు. ఆయన పర్యటనలో మన దేశం తరపున కొన్ని ముఖ్యమైన విషయాలను, చైనా యొక్క చొరబాటుతో కలిపి, రేకెత్తించాలని ఆశించాము, కానీ ఆయన దౌత్య చర్చల్లో ఈ విషయాలేవీ ప్రస్తావించలేదని తెలిసి చాలా నిరాశపడ్డాము.

**చైనా యొక్క సైన్యం చొరబడడాన్ని ఒక సంబంధంలేని సంఘటనగా భావించరాదు. మనము ఆ విషయాన్ని విస్తారపరిదిలో చూసినపుడు, అది పూర్తిగా విభిన్నంగా ఉంటుంది. చైనా పాకిస్తాను లోని గ్వదార్ ఓడ రేవును తమ అధిపత్యమ్లోకి తీసుకోవడం, పాకిస్తాను ఆక్రమిత కాశ్మీరులో తమ సైనికులను నింపడం, అరుణాచల్ ప్రదేశ్ పై కన్ను వేయడం, జమ్ము‑కాశ్మీరు వాసులకు కొన్నిసార్లు పరిమిత వీసాలు ఇవ్వడం, బ్రహ్మపుత్ర నదీ ప్రవాహాన్ని అడ్డుకోవడం లాంటివి చూస్తె దాని ప్రవర్తనలో ఒక ప్రక్రియ కనబడుతున్నది. ఆ ప్రవర్తన పెద్ద ప్రణాళికలో భాగంగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఇటువంటి ప్రక్రియలను గుర్తించడంలో యు.పి.ఎ. విఫలతను, భారత రక్షణ విషయంలో దౌత్య పరమైన భద్రతలను తీసుకోకపోవడంపై బీజేపి తమ తీవ్ర చింతను వ్యక్తంచేస్తున్నది.** అది చైనా కానివ్వండి లేక పాకిస్తాను లేక నేపాల్ లేక శ్రీ లంక లేక మాల్దీవ్స్

విషయంలో కానివ్వండి, యు.పి.ఎ. ప్రభుత్వ ఆధ్వర్యంలో భారత దౌత్య పరపతి చాలా మోతాదులో తగ్గినట్టు కనబడుతున్నది.

ఎన్.డి.ఎ. పాలనలో భారత విదేశాంగ విధాన రూపం బలోపేతంగాను, ఆచరణ యోగ్యంగానే కాక, దానిలో ముందుచూపు, సిద్ధాంత పఠిమ ఉండేవి. ఇప్పుడు యు.పి.ఎ ప్రభుత్వం ఆ రూపాన్ని పూర్తిగా విస్చిన్నం చేసింది. ఇదే విధమైన బలహీనమైన రక్షణ, దౌత్య వ్యూహాలతో కనుక యు.పి.ఎ. ప్రభుత్వం పాలనలో కొనసాగితే, 2014లో నాటో సైన్యం ఆఫ్ఘనిస్తాను నుండి వైతోలగినపుడు మన దేశ భద్రతకు భంగం వాటిల్లే ప్రమాదం ఉన్నది.

**(ఓం ప్రకాష్ కోహ్లి)**

కేంద్ర కార్యాలయ అధికారి